# నెలకు రూ. 2500 ఎప్పుడిస్తరు?

ఎమ్మెల్యేను ప్రశ్నిస్తున్న లక్ష్మి

**ఎమ్మెల్యేను నిలదీసిన మహిళ**

పెద్దపల్లి, మార్చి10(నమస్తే తెలంగాణ): మహిళలకు నెలకు రూ. 2500 ఎప్పుడిస్తరో చెప్పాలని పెద్దపల్లిలోని భూంనగర్‌కు చెందిన పరికిపండ్ల లక్ష్మి ఎమ్మెల్యే రమణారావును నిలదిసింది... నీది బీఆర్ఎస్ పార్టీనా అని చమత్కరిస్తూ... ఏమైన సమస్యలుంటే పర్సనల్‌గా కలిసి లేదా ఫోన్ ద్వారా చెప్పాలని ఎమ్మెల్యే సూచించారు. దీంతో ఒక్క సారిగా అక్కడున్న వారంత అవాక్కు అయ్యారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకోని పెద్దపల్లి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు, సిబ్బంది, మెప్మా మహిళలకు పలు ఆటల పోటీలు నిర్వహించగా, ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే చేతులగా మీదగా బహు మతుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక పథకాలు అమలు చేస్తోందని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఇందిర్మ ఇళ్లు పంపిణీ, ఇలా పథకాలను ఎమ్మెల్యే వివరిస్తున్న క్రమంలో మహిళలకు నెలకురూ. 2500 ఎప్పుడిస్తరు? మెప్మా రణాలు తీసుకొని వివిధ వ్యాపారులు చేస్తున్న క్రమంలో ఏదేని ప్రమాదంజరిగితే మరణిస్తే ఎలా? అందుకు గానూ ప్రభుత్వమే మహిళలందరికీ బీమా చేయించాలని లక్ష్మి అడగటంతో అక్కడున్న వారంతా అవాక్కయ్యారు.

ప్రత్యేక వాహనంలో సీపీకి వీడ్కోలు పలుకుతున్న పోలీస్ అధికారులు

# సీపీ శ్రీనివాస్‌కు ఘనంగా వీడ్కోలు

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 10: రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ బదిలీ నేపథ్యంలో కమిషనరేట్ పరిధి పోలీసు అధికారులు సీపీకి ఘనంగా వీడ్కోలు పలికారు. కమిషనరేట్ హెడ్‌క్వార్టర్ నుంచి ప్రత్యేక వాహనంలో సీపీని ఊరేగింపుగా గేట్ వరకు గౌరవ వందనాలు సమర్పిస్తూ, గజమాలతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ 13 నెలల పాటు రామగుండం పోలీసు కమిషనర్‌గా తనకు సహకరించి పోలీసు అధికారులు, సిబ్బంది, హోంగార్డు నుంచి అధికారి వరకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రామగుండం సీపీగా చేపట్టిన విధులు మరువలేనివని, సంతృప్తినిచ్చిట్లు పేర్కొన్నారు.

## ఇందిరమ్మ బిల్లులకు దళారులను ఆశ్రయించవద్దు

పాలకుర్తి, మార్చి10: ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, బిల్లుల కోసం దళారులను ఆశ్రయించవద్దని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ పేర్కొన్నారు. పాలకుర్తి మండలం రామారావుపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సోమవారం భూమిపూజ చేశారు. మొదటి విడతగా నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. ఇందులో పాలకుర్తి మండలం రామారావుపల్లిలో మొదటిరోజు 5 గురు లబ్దిదారుల ఇండ్ల నిర్మాణాలకు ముగ్గు పోసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, ఎంపిడీఓ రామ్మోహనాచారి, మక్కాన్‌సింగ్ సేవాసమితి అధ్యక్షురాలు మనాలిఠాకూర్, మాజీ ఎంపీపీ గంగాధర రమేష్, మండలపార్టీ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గోదావరిఖని, మార్చి 10: పట్టణంలోని ప్రెస్ ఫొటోగ్రాఫర్ గూడూరి శ్యాం సుందర్ సతీమణి సుశీలాదేవి అనారోగ్యంతో మృతిచెందగా, బాధిత ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే సుశీలదేవి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఇక్కడ నాయకులు మహంకాళి స్వామి, తిప్పారపు శ్రీనివాస్ ఉన్నారు.

# ప్రజావాణికి పోటెత్తిన ప్రజలు

ప్రజావాణిలో కలెక్టర్‌కు అర్జీలు ఇచ్చేందుకు బారులు తీరిన ప్రజలు

పెద్దపల్లి, మార్చి10: శాసన మండలి ఎన్నికల కోడ్ కారణంగా కొద్ది వారాలు ప్రజావాణి నిర్వహించలేదు. సోమవారం కలెక్టరేట్‌లో పునఃప్రారంభంగా కాగా ప్రజలు పోటెత్తారు. తమ అర్జీలు అందించేందుకు బారులు తీరారు. కలెక్టర్ కోయ శ్రీహర్షకు విజ్ఞప్తులు అందజేశారు.ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి దరఖాస్తులు పరిశీలించి సత్వరమే సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో నరేందర్, సర్వే ల్యాండ్ రికార్డు ఏడీ బీ శ్రీనివాసులు, డీఏవో దోమ ఆదిరెడ్డి, డీపీవో వీర బుచ్చయ్య, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రీబాయి పూలే మహిళా లోకానికే ఆదర్శం

- **మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

సావిత్రీ బాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, మార్చి 10: సావిత్రీబాయి పూలే మహిళా లోకానికి ఆదర్శనీయమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కొనియాడారు. సోమవారం సావిత్రీ బాయి పూలే వర్ధంతి సందర్భంగా మంథనిలోని రాజగృహాలో ఆమె చిత్రపటానికి పుట్ట మధూకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అట్టడుగువర్గాల కోసం త్యాగాలు చేసిన చరిత్రకారులను మరుగున పెట్టే చరిత్ర ఇంకా దేశంలో కొనసాగుతున్నదన్నారు. ఆడవాళ్లు చదువుకోలేని సమయంలో వారికి అక్షరాలు నేర్పించారని.. ఆమె నేర్పించిన అక్షరజ్ఞానంతోనే నేడు ఎంతో మంది ప్రయోజకులయ్యారని అన్నారు. అనేక మంది మహనీయుల చరిత్ర తెలిసేలా మంథని నియోజకవర్గంలో విగ్రహాలు ఏర్పాటు చేశామని తెలిపారు. త్వరలోనే పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా మంథనిలో సావిత్రీబాయి పూలే విగ్రహాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, ఎక్కటి ఆనంతరెడ్డి, ఆరెపల్లి కుమార్, గొబ్బూరి వంశీ, కాయితీ సమ్మయ్య పాల్గొన్నారు.

**బాధిత కుటుంబానికి పరామర్శ**

పట్టణంలో రావికంటి దామోదర్ దశ ది. కర్మకు పుట్ట మధూకర్ హాజరయ్యారు. ఆయన చిత్రపటంపై పూలు చల్లి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు.

**బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి**

రామగిరి, మార్చి 10 : ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తుండగా ఫిబ్రవరి 28న జరిగిన రోడ్డు ప్రమాదంలో రామగిరి మండలం నాగెపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల విజయ్ కుమార్ గాయపడ్డాడు. కరీంనగర్‌లోని హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా పుట్ట మధు సోమవారం పరామర్శించారు. విజయ్ కుమార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. కుంభమేళా బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రమాదంలో తొమ్మిది మంది గాయపడిన ప్రభుత్వం పట్టించుకోక పోవడం శోచనీమన్నారు.

## కొమురన్న ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

అంతర్గాం, మార్చి 10: ముర్మూరు కొమురన్న ఆశీస్సులు రామగుండం నియోజక వర్గ ప్రజలపై ఉండాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. మండలంలోని ముర్మూరు కొమురన్న జాతరను సోమవారం దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఏటా ముర్మూరు కొమురన్న జాతర నిర్వహించడం సంతోషకరమన్నారు. జాతర నిర్వాహకుడు గోపు ఐలయ్య యాదవ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ, మాజీ సర్పంచ్ ధరణి రాజేష్, బండారి ప్రవీణ్, ధర్మాజీ కృష్ణ, కొలిపాక మధుకర్ రెడ్డి, తుంగపిండి సతీష్, మాజీ వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మీ, మహేందర్ రెడ్డి, నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, అర్శనపల్లి శ్రీనివాస్, బొడ్డు రవీందర్, కోల సంతోష్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సాప్ నూతన పరిజ్ఞానంపై శిక్షణ తరగతులు

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 10: సాప్‌లో ఫైల్ లైఫ్ సైకిల్ మేనేజ్‌మెంట్‌పై ఆర్జీ-2 జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో అన్ని విభాగాల అధికారులకు, క్లారికల్ సిబ్బందికి ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఐటీ కార్పొరేట్ ప్రోగ్రామర్ శంకర్, ఎస్‌టీపీపీ ట్రైనీ సిస్టం తిరుమల్‌లు హాజరై శిక్షణనిచ్చారు. కాగిత రహిత, సమయాభావం కలగకుండా సంస్థకు సంబంధించిన అనమతులు లావాదేవీలు, పేపర్ వర్క్స్ లేకుండా శాప్‌లోనే ముఖ్య అధికారుల సంతకాలు, కార్పొరేట్ స్థాయి అధికారులు అనుమతులను కంప్యూటర్ ద్వారానే అందించే ఫైల్ మూమెంట్ విధానంను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇప్పటివరకు సింగరేణి వ్యాప్తంగా ఉత్తర, ప్రత్యుత్తరాలు, సరుక్యలర్లు కాగితాలపైనే జరుగుతూ ఉన్నాయి. ఇకపై అన్ని రకాల ఉత్తర, ప్రత్యుత్తరాలు సాప్ ద్వారా మాత్రమే జరగడానికి కొత్త ప్రోగ్రాం తయారు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ ట్రైనీ సిస్టం ఎం.అశ్వరీ, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మట్టి అక్రమ రవాణాను ఆపాలి

- **బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, బసంత్‌నగర్ అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం అధ్యక్షుడు కౌశిక్ హరి**

మాట్లాడుతున్న కౌశిక హరి

పెద్దపల్లి, మార్చి10: అంతర్గాం మండలం మూర్మూరు చెరువు నుంచి మట్టి అక్రమ రవాణాను వెంటనే ఆపాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, బసంత్‌నగర్ అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం అధ్యక్షుడు కౌశిక్ హరి డిమాండ్ చేశారు. మట్టి అక్రమంగా తరలింపును ఆపాలని కోరుతూ కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం కౌశిక్ హరి మా ట్లాడారు. గతేడాది మేలో ఇద్దరు ఇటుక బట్టి యజమానులు ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ఏరియాలో చెరో 3వేల టన్నులు మొత్తం 6వేల టన్నుల మట్టి వెలికితీతకు రూ. 1. 80లక్షల చొప్పున మొత్తం రూ. రూ. 3.60లక్షలు చెల్లించి అనుమతులు తీసుకున్నారని తెలిపారు. కానీ అనుమతి మించి మట్టిని రవాణా చేశారని ఫిర్యాదులు వెల్లువెత్తడంతో 70వేల టన్నులు మట్టిగా గుర్తించి సీజ్ చేశారని గుర్తు చేశారు. దీంతో సదరు ఇటుక బట్టీ యాజమానులు కోర్టు కాపీ చూపుతూ 20 రోజులుగా ఎలాంటి వే బిల్లులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని ఆరోపించారు. దాదాపు లక్ష టన్నుల మట్టిని అక్రమంగా తరలించి ప్రభుత్వ ఖజానాకు దాదాపు రూ. 4 కోట్లు గండి కోట్టారని ఆరోపించారు. అక్రమ మట్టి రవాణాను ఆపకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నిమ్మరాజుల రవి, మద్దికుంట శంకర్, కుక్క గంగప్రసాద్, తమ్మనవేని మహేశ్, ముత్యం లక్ష్మణ్, వంశీ, రవితేజ, ఉప్పు రాజు కుమార్, దాసరి సతీష్, మదాసి శ్రీనివాస్, బత్తిని సతీష్, చంద్రమోహన్, కుర్ర రమేష్, కాంపెల్లి సుధాకర్, గాలేంకి ప్రసాద్, వొల్లపు మల్లేశ్, దొబ్బెల తిరుపతి, గోనే రాజయ్య, శంకర్ నాయక్, మాటేటి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఖని'లో ఆటో కార్మిక సేవా సమితి ఆవిర్భావం

కోల్‌సిటీ, మార్చి 10: ఆటో డ్రైవర్ల అభ్యున్నతి, సంక్షేమం లక్ష్యంగా గోదావరిఖనిలో ఆటో కార్మిక సేవా సమితి ఆవిర్భవించింది. గోదావరిఖని గంగానగర్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. వీహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత వ్యాల్ల హరీష్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్ల జీవితాలకు భరోసాగా ఈ సేవా సమితిని ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ నియోజక వర్గ అధికార ప్రతినిధి జాహెద్ పాషా తెలిపారు. కాగా, గౌరవ అధ్యక్షుడిగా వ్యాల్ల హరీశ్ రెడ్డిని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కడార్ల శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా ఎలపల్లి అంజయ్య, అధికార ప్రతినిధి జాహెద్ పాషా, సలహాదారులుగా పొలాడి శ్రీనివాసరావు, నారుమల్ల రమేష్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో మృతి చెందిన గాజుల చంద్రమౌళి, ఎండీ రఫీల కుటుంబాలకు రూ.10వేల చొప్పున సాయం అందజేశారు. కార్యక్రమంలో బురహాన్, నీలారపు రవి, నమేండ్ల కుమార్, ఎండీ అన్ను, చందర్, కొండ సంపత్‌తో పాటు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## యువతివివాహానికి సాయం

జ్యోతినగర్, మార్చి 10: పేదింటి యువతి వివాహానికి శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు అండగా నిలిచారు. దాతల సహకారంతో రూ.40వేల విలువైన కానుకలు (పెట్టుపోతలు) అందజేసి తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. రామగుండం ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన తాళ్లపల్లి జోగయ్య-జయ దంపతులకు ముగ్గురు ఆడ పిల్లలు. పెద్దమ్మాయి కరుణ ఇంటర్ పూర్తి చేసింది. ఈనె 12న యువతి వివాహం నిశ్చయమంది. ఆ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న సీతారామ సేవా సమితి తాజాగా సోమవారం రూ.40వేలతో మంచం, బీరువా, డ్రెస్సింగ్ టేబుల్, సామగ్రి అందజేశారు.

## సీఐఎస్ఎఫ్ రైజింగ్‌డే

జ్యోతినగర్, మార్చి 10: సీఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకోని సోమవారం సీఐఎస్ఎఫ్ కాంప్లెక్స్‌లో రైజింగ్‌డే వేడుక నిర్వహించారు. సీఐఎస్ఎఫ్ సిబ్బంది నిర్వహించిన పరేడ్‌తో సీఐఎస్ఎఫ్ బ్యారక్ పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ రైజింగ్‌డేకు ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్‌కుమార్ సమంత పాల్గొని గౌరవ వందనం స్వీకరించి మాట్లాడారు. ఇక్కడ సీఐఎస్ఎఫ్ సీనియర్ కమాడెంట్ ముఖేశ్ కుమార్, డిప్యూటీ కమాడెంట్ ఆంజనేయ రాజు, ఎన్టీపీసీ జీఎంలు, సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME
I Mekala Lasya C/o. NageshwarRao (Old Name) H.No. 6-30, GajyaNayak Thanda, Machareddy Mandal Kamareddy Dist. My Name and address changed to DAMMA SRAVANTHI W/o. DAMMA SATHESH (New Name) H.No. 1-75/1, V/o. Moraipalle, Musthabad Mandal Rajanna Sircilla Dist.TS
NTK-00000

CHANGE OF NAME
Eleti Parameshwari, W/o. Eleti Raghupathi (Old Name) R/o. H.No. 1-85, Bogampadu, Sirsedu Ellandakunta mandal, Karimnagar Dist. my Name was changed To Poddhutoori Parameshwari W/o. Eleti Raghupathi (New Name)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

సఖీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పెద్దపల్లి, మార్చి10: మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళా సంఘం సభ్యురాలు రజియా బేగం మొబైల్ టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించారు. అలాగే 141 సంఘాలకు గానూ రూ. 19, 58,50, 000 చెక్కును మహిళా సంఘాలకు అందజేశారు. ఆటల పోటీల గెలుపొందిన మున్సిపల్ మహిళా ఉద్యోగులు, సిబ్బంది, మెప్మా మహిళలకు బహుమతులు అందజేశారు. ఉత్తమ సేవలందించిన మహిళా ఉద్యోగులు, సిబ్బందిని సన్మానించారు. మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, మున్సిపల్ సిబ్బంది,మెప్మా మహిళలు పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్, మార్చి 10: పట్టణంలోని నందన గార్డెన్స్‌లో జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కతారి రేవతీరావుతో కలిసి సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ..మహిళలకు అన్ని విదాల సంక్షేమ ఫలాలు అందిస్తున్న ప్రభుత్వం తమదని అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి పి వేణుగోపాల్‌రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి కలిందిని, జిల్లావైద్యారోగ్యశాఖ అధికారి అన్నప్రసన్నకుమారి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

**సఖీ నూతన భవనం ప్రారంభం**

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని రంగంపల్లిలో నిర్మించిన సఖీ కేంద్రం కొత్త భవనాన్ని ఎమ్మెల్యే విజయరమణారావ, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కతారి రేవతీరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప-సురేందర్, పెద్దపల్లి సీడీపీవో కవిత, సఖీ కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ దారవేన స్వప్నయాదవ్, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ కొల్లూరి ఉమాదేవి, మర్రి రమ, మాజీ కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

కోల్‌సిటీ, మార్చి 10: మహిళలు అవకాశాలను అందిపుచ్చుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్ జే.అరుణ శ్రీ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మెప్మా ఆధ్వర్యంలో సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయం ఆవరణలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాగా, అంతకు ముందు మహిళా సమాఖ్య సభ్యులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించగా, మహిళలు ఆసక్తిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, మెప్మా టీఎంసీ మౌనిక, సీఓలు ఊర్మిళ, శ్వేత, ప్రియదర్శిని, శమంత, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నూనె లతా మోహన్, ప్రతినిధులు వెంగళ, పద్మలత, పరిపూర్ణ పాల్గొన్నారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభం**

కాల్వశ్రీరాంపూర్, మార్చి10: అంకంపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే విజయరమణారావు సోమవారం ముగ్గు పోశారు. మండలంలో అంకంపల్లిని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. త్వరలో దశల వారీగా ఇండ్ల నిర్మాణం చేపడతామన్నారు. అనంతరం ఎమ్మెల్యేను గ్రామస్తులు పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణచందర్‌రావు, ఎంపీవో కిరణ్, నాయకులు ఉన్నారు.

## రామగుండం బల్దియాలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

కోల్‌సిటీ, మార్చి 10ః జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పర్యవేక్షణలో రామగుండం నగర పాలక సంస్థలో సోమవారం నుంచి పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ ప్రారంభించారు. జోన్‌కు ఒక డివిజన్ చొప్పున 12 డివిజన్‌లలో ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఇతర డివిజన్‌లలో పని చేస్తున్న సిబ్బందిలో కొంతమంది సేవలను ప్రస్తుతం ఉన్న సిబ్బందికి అదనంగా ఉపయోగించుకుంటూ ఎంపిక చేసిన డివిజన్‌లలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపడుతున్నారు. నిల్వ ఉన్న చెత్త కుప్పలను తొలగించడం, మురుగు నీటి కాలువల్లో పూడికతీత తదితర పనులను నిర్వహిస్తున్నారు. సోమవారం నుంచి ప్రారంభమైన ఈ స్పెషల్ డ్రైవ్ ఈనెల 14వ తేదీ వరకు కొనసాగనుంది. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపడుతున్న డవిఇజన్లను సందర్శించి పనులను పరిశీలించారు. పారిశుధ్య అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## అక్రమ లేఔట్లను ఎల్ ఆర్ఎస్ లేకుండా రిజిస్ట్రేషన్ చేయొద్దు

పెద్దపల్లి, మార్చి10: ఎల్ఆర్ఎస్ కాకుండా అక్రమ లేఅవుట్లలలోని ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయొద్దని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఎల్ఆర్ఎస్‌పై అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. లే ఔట్ క్రమబద్ధీకరణ 2020 పథకానికి దరఖాస్తు చేసుకున్న వారు పూర్తి ఫీజుతో పాటు ఓపెన్ స్పేస్ చార్జీలను ఈనెల 31 చెల్లిస్తే 25 శాతం రాయితీ లభిస్తుందని స్పష్టం చేశారు. సమావేశంలో పెద్దపల్లి, మంథని ఆర్డీవోలు గంగయ్య, సురేశ్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేశ్, మనోహర్, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

**పెద్దపల్లి ఎంసీహెచ్‌లో 2డీ ఎకో సేవలు..**

జిల్లాలోని ప్రభుత్వ మాతా శిశు దవాఖానలో ఉచితంగా 2డీ ఎకో సేవలు అందించనున్నట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష వెల్లడించారు. 2డీ ఎకో సేవలందించేందుకు నియామకమైన డాక్టర్ ప్రియాంక సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఇక్కడ డీసీహెచ్ఎస్ డాక్టర్ కే శ్రీధర్, డీఎంహెచ్‌వో డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ఉన్నారు.

**24 గంటల్లో క్రమబద్ధీకరణ పత్రాల జారీ**

ఎల్ఆర్ఎస్‌పై ప్రజలకు ఎటువంటి సందేహాలున్న మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ వద్ద నివృత్తి చేసుకోవాలని, ప్రభుత్వం నిర్దేశించిన రుసుం చెల్లించిన తర్వాత 24 గంటలలో క్రమబద్ధీకరణ మంజూరు పత్రాలు జారీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. సోమవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ పై లేఔట్ డెవలపర్లు, రియల్టర్లు, డాక్యుమెంట్ రైటర్లకు అవగాహన కల్పించారు. జిల్లాలో 16 వేల స్థలాల క్రమబద్ధీకరణ కోసం సంబంధిత ఓనర్లకు ఫీజు వివరాలు తెలియజేశామని, ఇప్పటి వరకు 400 మంది మాత్రమే స్పందించారని తెలిపారు. ఈనెలాఖరులోగా ఎల్ఆర్ఎస్, ఓపెన్ స్పెస్ చార్జీలను చెల్లించి 25 శాతం పొందాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీ ఢీకొని మహిళ మృతి

కమాన్‌పూర్, మార్చి 10 : పెద్దపల్లి మంథని ప్రధాన రహదారిలో కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్ క్రాస్ రోడ్డు వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన దొంతుల వాణి( 49) అక్కడికక్కడే మృతి చెందింది. ఈ రోడ్డు ప్రమాద సంఘటనకు సంబంధించిన వివరాలు లా ఉన్నాయి. కల్వచర్ల గ్రామానికి చెందిన దొంతుల సురేశ్- వాణి దంపతులు బైక్‌పై కమాన్‌పూర్‌కు వస్తుండగా, అదే రహదారిలో రోడ్డు పక్కన నుంచి లారీ రోడ్డుపైకి ఎదురుగా వస్తూ ఢీకొంది. బైక్‌పై వెనుకల కూర్చున్న వాణి కింద పడింది. దీంతో ఆమె అక్కడికక్కడే చనిపోయింది. అదే సమయంలో కమాన్‌పూర్ క్రాస్‌రోడ్డు వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి మంథని రహదారిపై వాహనాలు తనిఖీలు చేస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకోని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- **21 నుంచి ఏప్రిల్ 4 వరకు**
- **41 పరీక్షా కేంద్రాల ఏర్పాటు**
- **డీఈవో డీ మాధవి**

పెద్దపల్లి , మార్చి10: జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని డీఈవో డీ మాధవి సంబంధిత అధికారులకు సూచించారు సోమవారం కలెక్టరేట్ సీ విభాగం సూపరింటెండెంట్ బీ ప్రకాష్‌తో కలిసి డీఈవో టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ నిర్వాహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు డీఈవో మాట్లాడుతూ, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు 10వ తరగతి పరీక్షల ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహణకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే దా 7 వేల మంది విద్యార్థుల కోసం ఏర్పాటు 41 పరీక్ష కేంద్రాలతో మౌళిక వసతులు కల్పించాలని సూచించారు. సమావేశంలో ఆర్టీసీ, విద్యుత్, పంచాయతీ, మున్సిపల్, పోస్టల్, ట్రెజరీ, సంబంధిత ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఓసీపీ-1లో షార్ట్ సర్క్యూట్

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 10 : సింగరేణి సంస్థ ఆర్జీ-3 పరిధిలోని ఓసీపీ-1లో ఆదివారం రాత్రి 5క్యూబిక్ మీటర్ షావల్ షార్ట్ సర్క్యూట్‌కి గురైంది. ఈ ప్రమాదంలో షావల్ దాదాపు 60శాతం దగ్ధమైనట్లు అధికారులు పేర్కొన్నారు. ఘటనకు సంబంధించి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ప్రాజెక్టులోని బిలాయి ఫీడర్ దగ్గర నిల్వ బొగ్గును ఎత్తి వేసేందుకు టీహెచ్-9 5క్యూబిక్ మీటర్ షావల్‌ను పెట్టారు. ఆపరేటర్ పని పూర్తయిన తరువాత అక్కడే షావల్‌ను పార్కింగ్ చేసి వచ్చాడు. ఆ తరువాత ఆయిల్ లీకేజీ కావడంతో షార్ట్‌సర్క్యూట్‌కు గురై ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. ప్రమాద సమయంలో ఆపరేటర్ లేకపోవడం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది. యంత్రాలకు సరైన సమయంలో మరమ్మతులు చేయకపోవడంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఉద్యోగులు వాపోతున్నారు.

## క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

రామగిరి మార్చి 10: ఆటల్లో క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాని, ఆర్జీ – 3 జీఎం ఎన్. సుధాకర్‌రావు అన్నారు. సోమవారం మంథని జేఎన్టీయూలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఐదు రోజులుగా మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న బీ జోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిలిచింది. ఫిజికల్ డైరెక్టర్ పింగళి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ కోల శ్రీనివాస్, అడ్రియాల ప్రాజెక్టు అసిస్టెంట్ మేనేజర్ శ్రావణ్ కుమార్, కళాశాల పరిపాలనాధికారి సుమన్‌రెడ్డి, పీడీ సునీల్ పాల్గొన్నారు.

## పరిహారం చెల్లించకుంటే పనులు అడ్డుకుంటాం

ముత్తారం, మార్చి 10: గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా పనులు ప్రారంభిస్తే రైతులతో కలిసి పనులు అడ్డుకుంటామని మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. లక్కారం, సర్వారం మైదంబండ, పోతారం, కేషన్ పల్లి, అడవి శ్రీరాంపూర్, ఓడేడ్ శివారులలో హైవే నిర్మాణంలో భూములు కోల్పోతున్నా రైతుల భూమిలోని వ్యవసాయ బావి, బోర్లకు, పైప్ లైన్లకు, చెట్లకు నష్ట పరిహారం చెల్లించాకే, ఆ భూములలో పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పరిహారం చెల్లించకుండా అధికారులు, కాంట్రాక్టర్లు కాని పంట పొలాలో పనులు నిర్వహిస్తే సహించేది లేదన్నారు.

## కార్మికులకు ద్రోహం తలపెట్టిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు

గోదావరిఖని, మార్చి 10: మన గనులు మనకే కావాలని పోరాడే కార్మికులకు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ద్రోహం తలపెట్టాయని సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు ఆరోపించారు. స్థానిక హెచ్ఎంఎస్ కార్యాలయంలో సోమవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి టీ.శ్రీనివాస్, ఐఎన్టీయూసీ అధ్యక్షులు కామెర గట్టయ్య, ఏఐఎఫ్‌టీయూ నాయకులు రాములు, టీఎస్‌టీయూసీ నాయకులు ఏడుకొండలు మాట్లాడారు. కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సింది పోయి రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి అండగా ఉండాలని అడగాల్సింది పోయి, సింగరేణి బ్లాకులను వేలంలో పెట్టాలని మనం పాల్గొనాలని ప్రభుత్వానికి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు మెమోరాండం సమర్పించడం విస్మయంగా ఉందన్నారు. సమావేశంలో ఐ.కృష్ణ, జక్కుల నారాయణ, ఇ.నరేష్, జైపాల్ సింగ్, రాజన్న, శేఖర్, రాయపోశం తదితరులున్నారు.

## విజ్ఞానాన్ని పంచుకునే ట్విన్నింగ్ కార్యక్రమం

పాలకుర్తి, మార్చి10: పాలకుర్తి మండలం బసంత్‌నగర్ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో విజ్ఞానాన్ని పంచుకుని ట్విన్నింగ్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. బసంత్‌నగర్, కన్నాల ఉన్నతపాఠశాలలో ఏర్పాటుచేసిన ఐఎఫ్‌పీ ప్యానల్స్ ద్వారా విద్యాబోధన ప్రక్రియ, నాణ్యమైన విద్యను పలు ప్రాథమికోన్నతపాఠశాల్లలోని విద్యార్థులకు వివరించారు. మండలంలోని ఎల్కలపలిల, కొత్తపల్లి, రామారావుపల్లి, రాణాపూర్ గ్రామాల్లో ప్రాథమికోన్నతపాఠశాల విద్యార్థులకు ఐఎఫ్‌పి ప్యానల్‌ద్వార పలురకాలైన పాఠ్యాంశాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పిఎంషేక్, ఎంఇఒ టి.విమల, ప్రదానోపాధ్యాయులు కమలాకర్‌రావు, గాయత్రిదేవి, వై. ప్రతాపరెడ్డి, రమాదేవి, ఉపాధ్యాయులు కె. కనకతార, పి. రాజేష్, తదితరులు పాల్గొన్నారు.